## పీర్లగుట్టపై ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు



ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నర్సాపూర్, డిసెంబర్ 30 : పట్టణంలోని పీర్లగుట్ట వద్ద ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఉర్సు మూడు రోజులపాటు కొనసాగనున్నది. ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఉత్సవాల్లో పాల్గొని పీర్లగుట్టపై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ నయీమొద్దీన్ ఇంటి నుంచి గంధం ఊరేగింపు చేపట్టారు. కార్యక్రమంలో జడ్పీ కో-ఆప్షన్ మెంబర్ మన్సూర్, మున్సిపల్ వైస్‌చైర్మన్ నయీమొద్దీన్, బీఆర్‌ఎస్ నాయకుడు అశోక్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మన్ రాజూయాదవ్, నాయకులు దావూద్, జ్ఞానేశ్వర్, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

## 'శేరి' కుటుంబానికి 'గుత్తా' పరామర్శ



రాంరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి

మెదక్, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ) : మెదక్ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి చిన్ననాన్న శేరి రాంరెడ్డి ఇటీవల మృతి చెందారు. శేరి రాంరెడ్డి సమీప బంధువు, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి శనివారం సాయంత్రం కూచన్‌పల్లిలోని ఆయన గృహానికి చేరుకుని రాంరెడ్డి సతీమణి భారతమ్మ, కుమారుడు శ్రీనివాస్‌రెడ్డిని ఓదార్చారు. రాంరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్సీ వెంట సర్పంచ్‌లు దేవాగౌడ్, యామిరెడ్డి, సాయగౌడ్, బీఆర్‌ఎస్ నేత జైపాల్‌రెడ్డి ఉన్నారు.

### లోక్‌అదాలత్‌లో కేసుల పరిష్కారం

■ నర్సాపూర్, డిసెంబర్ 30 : లోక్‌అదాలత్‌లో కక్షిదారులు రాజీ మార్గంలో వెళ్లి కేసులను సత్వరమే పరిష్కరించుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి అనిత సూచించారు. నర్సాపూర్ కోర్టులో శనివారం లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి అనిత మాట్లాడుతూ.. కక్షిదారులు కేసుల ద్వారా విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా, రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకోవాలన్నారు. భూ వివాదాలను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని సూచించారు. ప్రజలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. లోక్‌అదాలత్‌లో ఏపీపీ రాఘువేందర్, ఏజీపీ సత్యనారాయణ, ఎస్సైలు, న్యాయవాదులు, బెంచ్ మెంబర్ మధుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

### జాతీయస్థాయి పోటీలకు కానిస్టేబుల్

■ పాపన్నపేట, డిసెంబర్ 30 : మండల పరిధిలోని ఎల్లాపూర్ గ్రామానికి చెందిన కానిస్టేబుల్ ప్రభాకర్‌గౌడ్ రన్నింగ్ పోటీల్లో రజత పతకం సాధించారు. హైదరబాద్‌లోని గచ్చిబౌలిలో శనివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి వంద మీటర్ల పరుగు పోటీల్లో ల్లాపూర్‌కు చెందిన కానిస్టేబుల్ టేక్మాల్ ప్రభాకర్‌గౌడ్ రజత పతకం కైవసం చేసుకొని జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. ప్రభాకర్‌గౌడ్ జడ్పీ చైర్‌పర్సన్‌కు గన్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. ప్రభాకర్‌గౌడ్‌ను సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి అభినందించారు.

### రాష్ట్రపోటీల్లో గురుకుల విద్యార్థులు

■ నర్సాపూర్, డిసెంబర్ 30 : పట్టణంలోని గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటారు. గురుకుల సొసైటీ రాష్ట్రస్థాయి పోటీలు జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లా కాటారంలో ఈ నెల 27 నుంచి 30 వరకు జరిగాయి. ఈ క్రీడా పోటీల్లో నర్సాపూర్ గురుకుల విద్యార్థులు అశోక్, విష్ణు, పవన్, కిషన్ వివిధ పోటీల్లో పతకాలు సాధించారు. విద్యార్థులను టీచర్లు శ్రీకాంత్, రాజు, పీడీ సుజాత అభినందించారు.

### విద్యార్థులకు వైద్యశిబిరం

■ చిన్నశంకరంపేట, డిసెంబర్ 30 : రాష్ట్రీయ బాల్ స్వస్థ్యలో భాగంగా మొబైల్ హెల్త్ టీం మెదక్ ఏరియా దవాఖాన డాక్టర్లు జంగరాయి పాఠశాలను శనివారం సందర్శించారు. డాక్టర్ సంతోషి(ఎంవో) ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేసి, సమస్యలు ఉన్నవారిని గుర్తించారు. విద్యార్థులకు ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రమేశ్‌చారి, ఉపాధ్యాయులు రోజా, మాధవి, శివకృష్ణ, ఏఎన్‌ఎం జ్యోతి, అంగన్‌వాడీ కార్యకర్తల లలిత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



నర్సాపూర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ రమేశ్



శివ్వంపేట : పెద్దగొట్టిముక్లలో డీఆర్డీవో శ్రీనివాస్ పరిశీలన




రామాయంపేట పట్టణంలో దరఖాస్తుల స్వీకరణ



చిన్నశంకరంపేట : శాలిపేటలో ఆర్డీవో రాజేశ్వర్ పర్యవేక్షణ



వెల్దుర్తి : దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



చిలిపిచెడ్ : చండూర్‌లో దరఖాస్తులు స్వీకరణ



తూప్రాన్ : కోనాయపల్లి (పీబీ) గ్రామంలో..



రేగోడ్ : దరఖాస్తులను అందజేస్తున్న ప్రజలు

# గ్రామాల్లో 'ప్రజాపాలన'

- ■ కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ
- ■ పట్టణాల నుంచి తరలివస్తున్న ప్రజలు
- ■ సందేహాలు తీర్చలేకపోతున్న అధికారులు

నర్సాపూర్/ శివ్వంపేట/ మెదక్ మున్సిపాలిటీ/ రామాయంపేట/ రామాయంపేట రూరల్/ చిన్నశంకరంపేట/ పెద్దశంకరంపేట/ తూప్రాన్/ చిలిపిచెడ్/ నిజాంపేట/ వెల్దుర్తి, డిసెంబర్ 30 : ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగపర్చుకోవాలని అదనపు కలెక్టర్ రమేశ్ అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని 5వ వార్డులో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా దరఖాస్తులను స్వీకరించాలని అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు.

**ఉచితంగానే దరఖాస్తులు : కమిషనర్ వెంకటగోపాల్**

ఆరు గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను బయట కొనవద్దని మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్ ప్రజలకు సూచించారు. మున్సిపాలిటీలో ఉచితంగా దరఖాస్తు ఫారాలు ఇస్తామని తెలిపారు. ప్రజలు దరఖాస్తు ఫారాలకు రుసుము చెల్లించవద్దని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నయీమొద్దీన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**చిత్తశుద్ధితో పనిచేయాలి : డీఆర్డీవో శ్రీనివాస్**

శివ్వంపేట మండలంలోని పెద్దగొట్టిముక్ల, చెన్నాపూర్, పోతులబొగుడ, పాంబండ గ్రామాల్లో తహసీల్దార్ శ్రీనివాస్ చారి, ఎంపీడీవో భారతితో కలిసి డీఆర్డీవో శ్రీనివాస్ ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని డీఆర్డీవో శ్రీనివాస్ సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు చంద్రకళ, భారతి, శివులు, హరికిషన్‌రావు, ఎంపీవో తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు నవీన్, ప్రభాకర్‌రెడ్డి, ఆంజనేయులు ఉన్నారు.

**మెదక్ పట్టణంలోని నాలుగు వార్డుల్లో..**

జిల్లా కేంద్రంలోని 9, 10, 11, 12వ వారుల్లో అధికారులు ప్రజాపాలన దరఖాస్తులను ప్రజల నుంచి స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కమిషనర్ జానకీరాంసాగర్, కౌన్సిలర్లు కల్యాణి, సుంకయ్య, సమియొద్దీన్, బీఆర్‌ఎస్ నాయకులు మధుసూదన్‌రావు, నర్సింహులు, శివరామకృష్ణ, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

**పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**★ రామాయంపేట మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్**

రామాయంపేటలోని 8వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, మేనేజర్ శ్రీనివాస్, ఏవో రాజ్‌నారాయణ దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తుల స్వీకరణ జనవరి 6వ తేదీ వరకు కొనసాగుతుందని, ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమాలలో ఆర్పీలు లావణ్య, పద్మ, కవిత, బీఆర్‌ఎస్ నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

రామాయంపేట మండలం దామరచెర్వు, రాయిలాపూర్, కాట్రియాల, దంతేపల్లి గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శివప్రసాదరావు, నర్సాగౌడ్, సురేశ్‌నాయక్, శ్యాములు, తహసీల్దార్ రజనీకుమారి, ఎంపీడీవో ఉమాదేవి, ఉప సర్పంచ్‌లు రమేశ్, స్రవంతి ఉన్నారు.

**కొనసాగుతున్న ప్రజాపాలన : ఆర్డీవో రాజేశ్వర్**

చిన్నశంకరంపేట మండలంలోని శాలిపేట, మల్లుపల్లి, చెన్నాయపల్లి, వెంకట్‌రావపల్లి గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ సందర్శించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట మండలంలోని దానంపల్లి, రామోజిపల్లి, సంగారెడ్డిపేట, జూకల్ తదితర గ్రామాల్లో తహసీల్దార్ గ్రేసీబాయి, ఎంపీడీవో రఫీకున్నీసా దరఖాస్తులు స్వీకరించారు.

తూప్రాన్ మున్సిపాలిటీతోపాటు, మండలంలోని కోనాయపల్లి (పీబీ), నర్సంపల్లి, నాగులపల్లి, వట్టూరులో దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి, తహసీల్దార్ విజయలక్ష్మి, సర్పంచ్‌లు పాండు, సత్యనారాయణ, భగవాన్‌రెడ్డి, జానమ్మ తదితరులు పాల్గొన్నారు.

చిలిపిచెడ్ మండలంలోని చండూర్, గౌతాపూర్, గుజిరి తండా, గన్యతండాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ వినోదాదుర్గారెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ ముసాద్దిక్, ఎంపీడీవో శశిప్రభ, సర్పంచ్‌లు స్వరూప, శంకర్‌నాయక్, రాకేశ్‌నాయక్ పాల్గొన్నారు.

నిజాంపేట మండలం నార్లపూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలోజడ్పీటీసీ విజయ్‌కుమార్, ఆర్‌ఐ గంగాధర్‌గౌడ్, సీసీ స్వరూప, మండల ప్రత్యేకాధికారి గోవిందు, తహసీల్దార్ సురేశ్‌కుమార్, సర్పంచ్ అమరసేనారెడ్డి, ఎంపీటీసీ రాజిరెడ్డి, ఉప సర్పంచ్ సంజీవ్, కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

మాసాయిపేట మండలకేంద్రంలో సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, తహసీల్దార్ జ్ఞానజ్యోతి, పీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాజిరెడ్డి, ఎంపీటీసీ కృష్ణారెడ్డి దరఖాస్తులు స్వీకరించారు.

## పకడ్బందీగా ఉపాధి పనులు చేపట్టాలి

- ■ ఏపీడీ విరోజా, ఎంపీపీ వినోద ■ చిలిపిచెడ్‌లో ఉపాధి పనులపై ప్రజాదర్బార్



చిలిపిచెడ్ : ఉపాధిహామీ పనులపై ప్రజాదర్బార్‌లో మాట్లాడుతున్న ఏపీడీ విరోజా

చిలిపిచెడ్, డిసెంబర్ 30 : గ్రామాల్లో ఉపాధి హామీ పని కోసం దరఖాస్తు చేసే ప్రతి వ్యక్తికి జాబ్ కార్డులు అందజేయాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామని ఏపీడీ విరోజా అన్నారు. శనివారం చిలిపిచెడ్ ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వినోదాదుర్గారెడ్డి, ఎంపీవో రమేశ్ సమక్షంలో 2020 ఏప్రిల్ 1 నుంచి 2022 మార్చి 31 వరకు సంబంధించిన ఉపాధిహామీ పనులపై ప్రజాదర్బార్ నిర్వహించారు. రెండు వారాలుగా గ్రామాల్లో సామాజిక తనిఖీ సిబ్బంది ఉపాధిహామీ పనులపై సేకరించిన నివేదికను ఏపీడీ విరోజా, జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీహరి అధ్వర్యంలో ప్రజాదర్బార్‌లో వెల్లడించారు. సామాజిక బృందం సభ్యులు తెలిపిన వివరాలు.. మండలంలో రూ.17.37 కోట్ల చెల్లింపులు జరిగాయన్నారు. ఉపాధి పనుల్లో మస్టర్ల నిర్వహణతోపాటు ఏడు రిజిస్టర్ల నిర్వహణ సక్రమంగా నిర్వహించలేదన్నారు. పనులు చేసేందుకు ముందు, చేసే సమయంలో, చేసిన తర్వాత తీసే ఫొటోల నిర్వహణ లేదన్నారు. ఉపాధిహామీ అధికారులకు రూ.12వేల జరిమానా విధించారు. కార్యక్రమంలో ఏపీవో శ్యామ్‌కుమార్, సర్పంచ్ గోపాల్‌రెడ్డి, కార్యదర్శులు పాల్గొన్నారు.

## రూల్స్ పాటించాలి

- ■ న్యూ ఇయర్ వేడుకలపై నిఘా
- ■ రాత్రి వేళ గ్రామాల్లో పెట్రోలింగ్
- ■ అదనపు ఎస్పీ మహేందర్

మెదక్ అర్బన్, డిసెంబర్ 30 : ప్రజలు ప్రశాంత వాతవరణంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని అదనపు ఎస్పీ మహేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పోలీసులతోపాటు టాస్క్‌ఫోర్స్, క్రైమ్, షీ టీమ్స్, పెట్రోలింగ్ పోలీసులకు పలు సూచనలు చేశారు. ప్రజలు పోలీసులు సూచించిన నిబంధనలు పాటించాలన్నారు. రాత్రివేళ గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తామన్నారు. న్యూ ఇయర్ వేడుకలపై నిఘా ఉంటుందని, వేడుకల సందర్భంగా నిర్వహించనున్న సాంస్కృతిక కార్యక్రమాలకు తప్పనిసరిగా పోలీసు అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాలన్నారు. వేడుకలకు సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వాహనాల తనిఖీ చేపడుతామన్నారు. ఆపద సమయంలో 100 లేదా, పోలీస్ కంట్రోల్‌రూమ్ నెంబర్ 87126588కు సమాచారం ఇవ్వాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

OWN BUSINESS OFFER



★ 18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.

NT-2580-AII

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.